

వివరాలు మెయిన్‌లో

**రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు**


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 23 నవంబరు, 2024 | పేజీలు : 4


# ప్రజలందరికీ మంచినీరు ప్రభుత్వ లక్ష్యం

### హెచ్ఎండబ్ల్యూ ఎస్ సెగ్మెంట్స్ మిషన్ భగీరథ పైపులైన్ పనులకు శంకుస్థాపన : మంత్రి సీతక్క ,తుమ్మల, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎంపి చామల




**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించడానికి రూ.210 కోట్ల వ్యయంతో 16 కిలోమీటర్ల వరకు పైపులైన్ నిర్మాణం పనులకు పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణ భివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క) శంకుస్థాపన చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు అనసూయ (సీతక్క), రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలసి పైలాన్ ఆవిష్కరించడం జరిగింది. పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ మాట్లడుతూ ఈ పథకం ద్వారా 526 గ్రామాలకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. 25 వేల కోట్లతో ప్రతి మారుమూల గ్రామాలకు డబుల్ రోడ్లు, లింక్ రోడ్లు, సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 22 లక్షల మందికి రైతులకు 18 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రతి మహిళ ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం ద్వారా మూడు, నాలుగు వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత యువతకు రూ.50 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 26వ తేదీన గ్రామ పంచాయతీ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ పంచాయతీ వారోత్సవాలకు రూ.2 వేల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు అందడం లేదని మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నందున ఈ మంచినీటి కోసం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం 210 కోట్ల రూపాయలతో మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. 16 కిలోమీటర్ల దూరం వరకు పైప్ లైన్‌ను ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. 18 కోట్ల వ్యయంతో వడపర్తి నుండి చీకటి మామిడి వరకు రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. కొలనుపాక బ్రిడ్జి రోడ్డు, యాదాపూర్ తండా నుండి జలాల్‌పూర్ రోడ్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మూసి శుద్ధికరణ చేసి గోదావరి నీళ్లను తీసుకొని బస్వాపూర్, గంధమల్ల 1.5 టీఎంసీల నీళ్లు నింపి, లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గోదావరి జలాలతో 90 చెరువులను నింపడం జరిగిందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. 11 నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు మాట్లడుతూ ఆలేరు, భువనగిరి సెగ్మంట్‌లో మంచినీటి సమస్య ఉండదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మూసీ పాద యాత్ర చేసి మూసీ ప్రక్షాళనకు కట్టుబడి ఉందన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో డిప్యూటీ సీఎంని కలవడం జరిగిందని, మంత్రి సీతక్క బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు త్వరలోనే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది తెలిపారు. సైదాపురం గ్రామస్తులకు నష్టపరిహారం కింద రూ.30 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలేరు నియోజవర్గంలో కొన్ని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని గ్రామాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. రానున్న మూడు నెలల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తామన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గములో నీరు విషతుల్యం అయినందున స్వచ్ఛమైన మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధా హేమేంధర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతాలను ఆచరించిన మహానేత

### నిస్వార్థ ఆదర్శ రాజకీయాలకు నిలువుటద్దం నిదర్శనం... సాదాసీదా జీవనం

### ఆటోలో ప్రయాణం... పెంకుటిల్లే ఆయనకు స్థిరాస్తి గుర్రం యాదగిరిరెడ్డి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** నమ్మిన సిద్ధాంతాలను తూచా తప్పకుండా జీవితాంతం అనుసరిస్తూ నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఐ మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి. ఆయన మూడు పర్యాయాలు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ జీవితాంతం సాదాసీదాగా గడిపి భావితరాల నాయకులకు ఆదర్శంగా నిలిచారు. విలువలతో కూడిన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన యాదగిరిరెడ్డి కమ్యూనిస్టు పార్టీలో మొదటి నుంచి చురుకైన పాత్ర పోషిస్తూ భూస్వామ్యానికి వ్యతిరేకంగా భూపోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు వందల ఎకరాల భూములను పంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1978లో తొలి సారి ఎమ్మెల్యేగా పోటీచేసి స్వల్ప ఓట్లతో ఓటమిచెందారు. అయినా కూడా కుంగిపోకుండా మరో అడుగు ముదుకువేసి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ 1985లో మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఆయన తిరుగులేని విజయం సాధించారు. 1989, 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించారు. సుదీర్ఘకాలం ఎమ్మెల్యే, రాజకీయ నాయకుడిగా ఉన్న యాదగిరిరెడ్డి సొంత వాహనాన్ని కూడా ఏర్పాటు చేసుకోకుండా పరజల మధ్యలోనే ఉంటూ సామాన్య జీవితం గడపాలనే గొప్ప సంకల్పంతో ప్రైవేట్ ఆటోల్లోనే ప్రయాణం చేస్తూ తన గమ్య స్థానాలకు వెళ్లేవారు. కనీసం ద్విచక్ర వాహనం సైతం లేకుండా యాదగిరిరెడ్డి తన జీవితాంతం గడిపారు. నిత్యం క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా ఉంటూనే విలువలతో కూడిన రాజకీయాలు చేసి ఆయన భావితరాల వారికి ఆదర్శంగా నిలిచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రామన్నపేట నియోజకవర్గం నుంచి యాదగిరిరెడ్డి మూడుసార్లు ఎమ్మెలేయగా గెలుపొందారు. అయితే రామన్నపేట నియోజకవర్గాన్ని నాడు ప్రభుత్వం మూడు ముక్కలుగా చేసి అసెంబ్లీ నియోజకవర్గ స్థానాన్నే పూర్తిగా రద్దు చేసిన సంఘటన యాదగిరిరెడ్డి జీర్ణించుకోలేక కంట తడి పెట్టారు. వయోభారం లెక్కచేయకుండా నిత్యం పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో ఆయన చు రుగ్గా పాల్గొనేవారు. చేతిలో చిల్లిగవ్వలేని యాదగిరిరెడ్డి చివరకు అద్దె ఇంట్లో ఉంటూ ప్రభుత్వం ఇచ్చే పింఛన్ డబ్బులతో సామాన్య రైతు కుటుంబంలా జీవితం గడిపి నేటి యువ రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. తన చివరి శ్వాస వరకు సీపీఐ పార్టీ బలోపేతం కృషిచేసిన యోధుడు యాదగిరిరెడ్డి 2019లో పరమపదించారు.

# ఎన్‌జి కళాశాల అభివృద్ధికి మంత్రి హామీ



**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** నాగార్జున ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి ఇతోధికంగా సహకారం అందజేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ మంజూరు చేసిన ఆర్వో ప్లాంటును , వాటర్ కూలర్లను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతిష్టాత్మాకమైన నాగార్జున ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం మరియు చేనేత శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతీక్ ఫౌండషన్ నల్గొండ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని ప్రతీక్ ఫౌండేషన్ చేస్తోన్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేస్తోన్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఛైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ అబ్బాగోని రమేష్ గౌడ్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ప్రతీక్ ఫౌండషన్ సిఇవో డా. గోనారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ డా. పిల్లి సురేష్ బాబు, డా. పరంగి రవి కుమార్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్: నాగార్జునసాగర్ కృష్ణానది ఒడ్డున గుర్తు తెలియని మృతదేహం శుక్రవారం లభ్యమైంది. ఈ సంఘటన మండలంలోని జమ్మలకోట గ్రామ పరిధిలోని కృష్ణ నదిలో ఒక వ్యక్తి మృతి దేహం ఉన్నట్లు స్థానికులు గమనించారు, దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై వీరశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. 50 సంవత్సరాల వయసు కలిగి ఉన్న వ్యక్తి మృతిదేహం ఉన్నట్లు తెలిపారు. నీలి రంగు గీత లు కలిగి ఉన్న చొక్కా, ఆరంజ్ రంగు బనియన్, తెలు పు రంగు పంచె కట్టుకొని ఉన్నాడని ఆయన తెలిపారు. మృతుడి కాళ్లు నీలం రంగు నైలాన్ తాడుతో కట్టి ఉంద న్నారు. మృతుడి వివరాలు తెలిసినవారు 871 267 0199 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# బియ్యం సాయం



ప్రజాపక్షం/ శాలిగౌరారం: ఇటీవల అకాల మరణం పొందిన మండల పరిధిలోని వల్లాల గ్రామానికి చెందిన మీసాల నరేష్ కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కట్టగూరి శ్రీను 50 కిలోల బియ్యాన్ని తన వంతు సహాయంగా అందించాడు. మీసాల నరేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ అతని కుటుంబానికి అండగ నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు శంకర్ , గుండ్లపల్లి నాగరాజు , పెరుమాండ్ల నరేష్ ,కట్టగూరి రాము, మీసాల మహేష్, వెంకన్న, మీసాల వెంకన్న పాల్గొన్నారు.

# ఓటర్ నమోదుకు ప్రత్యేక క్యాంప్

ప్రజాపక్షం/బీబీనగర్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు కోసం రెండు రోజులు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసినట్లు బీబీనగర్ మండల రెవెన్యూ తాసిల్దార్ ఏం.శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో ప్రత్యేక బూతులు ఏర్పాటు చేసి ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

# గ్రంథాలయం అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : గ్రంథాలయం అభివృద్ధికీ కృషి చెయ్యాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ మంత్రులను కోరారు. శుక్రవారం మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న కుటుంబానికి ఎంఎల్ఎ చేయూత

ప్రజాపక్షం/ హాలియా: ఆరోగ్యం బాగాలేక ఆపదలో ఉన్న శీలం వెంకటయ్య కుటుంబానికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి చేయూతనిచ్చారు. హాలియా లోని ఆరో వార్డుకు చెందిన శీలం వెంకటయ్య గత కొన్ని రోజులుగా ఆరోగ్యం దెబ్బతిని హైదరాబాదు లోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుకున్నారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వెంకట కుటుంబ సభ్యులు అవార్డుకు చెందిన కౌన్సిలర్ గౌని సుధా రాణి రాజా రమేష్ కి చెప్పారు. దీంతో గౌని రాజా రమేష్ ఎమ్మెల్యే జై వీరుడుతో మాట్లాడి శీలం వెంకటయ్య కు ఎల్ వో సి ద్వారా 3 లక్షల రూపాయలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60 వేల రూపాయల చెక్కును శుక్రవారం వెంకటయ్య కు హాలియాలో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటయ్య కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్, కృష్ణ, మురళి, రంజిత్, హరిబాబు పాల్గొన్నారు.

# మహా పాదయాత్రను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/నందికొండ: ఈనెల 27, 28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ వరకుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే మహా పాదయాత్రకు నల్లగొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్, బస్ పాస్ సౌకర్యం,అదే విధంగా ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలతో పాటు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేసి ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడాలని అన్నారు.లో ఉద్యమకారులు హీరో కార్ రమేష్ జి,కంచర్ల సుధీర్, కుమార్, కొండలు, సిరికొండ మధు, పందిర్ల సత్యనారాయణ,పాక శివ నాగులు, చంద్రమౌళి పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతం కోసం ప్రతి కార్యకర్తా కృషి

ప్రజాపక్షం/చండూరు: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చండూరు మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జీ బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం జరిగిన మండల కమిటీ సమావేశంలో బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ చండూరు మండల ,మున్సిపాలిటీ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకుడు పాల్గొని పార్టీ సభ్యత్వంను అధిక సంఖ్యలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గెలిపించుకోవాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ మెంబర్ ఎండి షరీఫ్ , చండూరు మండల అడ్‌హక్ కమిటీ మెంబర్ అబ్బనబోయిన అంజయ్య యాదవ్, పార్లమెంట్ అడహక్ కమిటీ మెంబర్ శ్రీపతి రాంరెడ్డి, గంట అంజయ్య , అవ్వారు సుబ్బారావు, బోడ భిక్షమయ్య, సాపిడి నర్సింహ్మ, సాయం కనకయ్య, యాట వెంకటేశం , పాశం రఘుపతి, చిలువేరు రాజు, కడత కోటేశ్వర్ , కృష్ణతేజ , భూతరాజు నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



# నాకు న్యాయం చేయండి

ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్: భార్య ఉండగానే తన భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తమకు అన్యాయం చేస్తున్నాడని మహిళా సంఘాలు ప్రజా సంఘాలు తమకు అండగా నిలిచి న్యాయం చేయాలని బాధితురాలు మాధవి కోరారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జెడ్పి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నల్లగొండ విద్యాశాఖ అధికారి భిక్షపతి గత 14 సంవత్సరాల క్రితం తనను పెద్దల సమక్షంలో వివాహం చేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ముగ్గురు పిల్లలను కని తమను కాపురానికి తీసుకెళ్ల కుండా అనేక ఇబ్బందులకు గురి చేసాడని ఆమె ఆరోపించారు. విడాకుల కోసం కోర్టులో కేసులు వేసి కేసు కోర్టులో ఉండగానే మరొక మహిళను పెళ్లి చేసుకొని గుట్టుగా సంసారం చేస్తున్నాడని ఇట్టి విషయం తెలుసుకున్న నేను వారు నివాసం ఉన్న ఇంటి వద్దకు వెళ్లి నిలదీయగా తమ పైన కేసులు పెట్టించి ఇబ్బందులకు గురి చేశాడని ఆరోపించారు. తనకున్న పలుకుబడితో నన్ను బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఐద్వా జిల్లా నాయకురాలు పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన అధికారి ఒక మహిళను పెళ్లి చేసుకొని ఆమెకు విడాకులు ఇవ్వకుండా మరొక మహిళను చట్టానికి విరుద్ధంగా పెళ్లి చేసుకొని తన భార్యను నానా ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇట్టి విషయం పైన రేపు జిల్లా ఎస్పీని కలిసి అదేవిధంగా మహిళ కమిషన్ను కూడా కలవడం జరుగుతుందని తెలిపారు. అన్యాయానికి గురైన మాధవికి న్యాయం జరిగేంత వరకు తాము అండగా నిలిచి పోరాడుతామని ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశంలో పందుల సైదులు, బకరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆహ్వానపత్రిక అందజేత



ప్రజాపక్షం/కోదాడ: కోదాడ పట్టణంలోని వాయిలసింగారం రోడ్డులో గల మామిడి తోటలో రేపు నిర్వహిస్తున్న పురగిరిక్షత్రియ పెరిక సంఘం కార్తీకమాస వనభోజనాల మహోత్సవానికి హాజరు కావాలని కోదాడ పట్టణ పెరిక సంఘం నాయకులు శుక్రవారం కోదాడ డిఎస్పీ మట్టయ్యను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. అంతేకాక కోదాడ పట్టణ సిఐ రాము, హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు లను వనమహోత్సవానికి రావాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పరిచయ వేదిక మధ్యాహ్నం వనభోజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. పెరిక కులస్తులు ప్రతి ఒక్కరు తప్పని సరిగా హాజరై వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ రాజేష్, రామినేని శ్రీను, బొలిశెట్టి కృష్ణయ్య, కోటమధు, బుడిగెం రాజేష్, పాయలి కోటేశ్వరరావు, శ్రీరామ్, రవికుమార్, గన్న అశోక్, అంకతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నేడు నల్లగొండలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి దైద సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగల ఆత్మీయ సమ్మేళనం సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు మాదిగ మేధావులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నందున మాదిగలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

ప్రజాపక్షం/ శాలిగౌరారం: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం రోజు నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్య అతిథులుగా దామోదర రాజ నర్సింహ, మాజీ మంత్రి మోత్కూపల్లి నర్సింహులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని సునీల్ కోరారు.

# ఆవుదూడల పట్టివేత



ప్రజాపక్షం/కోదాడరూరల్: అక్రమంగా హైదరాబాద్‌కు కబేలాకు తరలిస్తున్న 15 ఆవుదూడలను కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం కోదాడ రూరల్ పరిధిలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనాకపల్లి మండలానికి చెం దిన కట్టమర్తి కార్తీక్ టాటాఏసి వాహనంలో 9ఆవుదూడలను, 6 మగ దూడలను హైదరాబాద్‌లోని కబేలాకు తరలిస్తున్నట్లు తెలిపా రు. ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తు న్న కట్టమూరి కార్తీక్, రమణపై కేసు నమోదు చేసి, ఆవుదూడల ను హై ద్రాబాద్‌లోని గోశాలకు తరలించినట్లు ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

# కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి సస్పెండ్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** మోతె మండల కస్తుర్భా పాఠశాలలో ప్రత్యేక అధికారి ధనలక్ష్మీ అక్రమంగా పిడిఎస్ బియ్యం విక్రయిస్తున్నారని పోలీసుల విచారణలో వెల్లడవ్వడంతో శుక్రవారం ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమెపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# సంచార జాతులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సంచార జాతులకు,ఎంబీసీలకు ప్రత్యేకముగా రిజర్వేషన్లు వారి జనాభా నిష్పత్తిలో వర్గీకరించి అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతుసంఘం నాయకులు మామిడి నర్సయ్యలతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. బీసీల రాజకీయ రిజర్వేషన్‌ల కొరకు దశాబ్దాల కాలంగా వివిధ రూపాల్లో ఆందోళనలు ,పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికి పాలకుల చెవికి ఎ క్కడం లేదని, నాడో బ్రిటీష్ కాలంలో బీసీ కులగణన జరిపారని, కులగణన జరపాలని బీసీ సంఘాల చేసిన ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణనకు ప్రభుత్వం ముందుకు రావడం పట్ల హర్షిస్తున్నామన్నారు.

# అయ్యప్ప విగ్రహం బహుకరణ





**ప్రజాపక్షం/మర్రిగూడః** యరగండ్లపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాములు పడి లేదు అని అడిగిన వెంటనే 18 మెట్ల ఇత్తడి పడి అయ్యప్ప విగ్రహం. దీపం.చమ్మలను రూ.38.వేల ఖర్చు తో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పులిమామిడి నరసింహారెడ్డి ఏడుదోడ్ల కృష్ణా రెడ్డిలు కలసి బహుకరించార.ఈసందర్భంగా పులిమామిడి నరసింహారెడ్డి మాట్లాడుతూ దైవచింతతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు అయ్యప్ప స్వామి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు నరసింహ రెడ్డి,కృష్ణా రెడ్డిలకు శలువతో సన్మానం చేశారు.కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు ఉన్నారు.

# పద్మశాలీలను బిసి-ఏలో చేర్చాలి : మారం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పద్మశాలీలను ప్రభుత్వం బీసీఏలోకి మార్చాలిన సామాజిక నేత మారం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్‌ను కలిసి పద్మశాలీల సమస్యలను వివరించడం జరిగిందన్నారు. పద్మశాలీలు ఆర్ధికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పద్మశాలీలను బీసీఏలో చేర్చడం ద్వారా ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉందని, ఇతక వృత్తులు చేసుకునేందుకు సబ్సిడి రుణాలు అందించాలన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ వెక్టర్ బాండ్ డిసీజెస్ కంట్రోలింగ్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ సాయి శోభ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి సేవలు, ఫార్మసీ సేవలు, ల్యాబ్ సేవలను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరిని అడిగి వారి వారి విధులను ఆరా తీశారు. ఆశాలు ఆరోగ్య కార్యకర్తలు సూపర్‌వైజర్‌ల మీటింగ్‌లో పాల్గొని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన నేషనల్ వెక్టార్ బాండ్ డిసీజెస్ కంట్రోలింగ్ ప్రోగ్రాం గురించి, క్షయ వ్యాధి గురించి, లెప్రసీ వ్యాధి గురించి హెచ్ఐవి గురించి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవల గురించి వివరించారు. డిసెంబర్ మొదటి వారంలో చేపట్టవలసిన లెప్రసీ కేసుల నిర్ధారణ ఇంటింటి సర్వే గూర్చి తెలుపుతూ డాక్టర్ విజయ్ తమ సిబ్బంది విధుల, రికార్డుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు డాక్టర్ శివాని, డాక్టర్ హారిక, పార్వతమ్మ, హెచ్ఈఓ నరసింహ, హెల్త్ సూపర్‌వైజర్ సుగుణ, ఆరోగ్య కార్యకర్తలు సుభాషిని, విజయ రాణి, అరుణ, సైదులు, అంజయ్య, యాకయ్య, ఫార్మాసిస్టు మమత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఎల్‌డిసి సందీప్, సురేష్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి భక్తి భజన సంకీర్తన పోటీలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీపాండురంగ స్వామి భజన మండలి స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భజన మండలి ఆధ్వర్యంలో జనవరి నెల 4,5,6వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలలో భాగంగా జనవరి 4,5వ తేదీలలో పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్ర స్థాయి భక్తి భజన సంకీర్తన పోటీలను నిర్వహించనున్నట్లు భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ్మా, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్లు తెలిపారు. భజన పోటీల్లో గెలుపొందిన భజన బృందాలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ, నాలుగవ బహుమతులకు గాను రూ.25వేలు,15వేలు, 11వేలు, 6వేలు, కన్సోలేషన్ రూ 5వేలతో పాటు షీల్ ,ప్రశంసా పత్రము అందజేసి ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. భజన పోటి నియమ నిబంధనలకు మరిన్ని వివరాల కోసం 984883654, 9440579494, 9848799323 భజన మండలి ఆర్గనైజర్స్ ఫోన్ నెంబర్స్‌కు సంప్రదించగలరని తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షులు సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత వెంకటేశం కోశాధికారి కొంగరి పండరినాథ్ మాజీ అధ్యక్షులు నోముల అశోక్, సభ్యులు ఎలగందుల రవీందర్ దేవరకొండ అశోక్,గుర్రం కృష్ణ ,భగవద్గీత సత్సంగ్ మండలి అధ్యక్షులు కట్కం తుకారం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వైభవంగా లక్షతులసి పూజ...



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలో వేంచేసిన వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో లక్ష తులసి పూజను వైభవంగా జరిపారు. ప్రాతః కాలార్చన జరిపి లక్ష తులసిని పట్టణ పురవీధులలో మేళతాళాలతో ఊరేగింపు చేశారు. శ్రీవేణుగోపాలస్వామిని, గోదాదేవి మూల మూర్తులకు పంచామృతాలతో, పంచసూక్తులతో అభిషేకం చేశారు. పట్టువస్త్రాలతో,పూలు,తులసి మాలలతో అలంకరించి మండపంలో భద్రపీఠంపై వేంచేసి అర్చక స్వాములు లక్ష తులసి అర్చన జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, పశ్య పిచ్చమ్మ, కోట వెంకటరావమ్మ, కోట లక్ష్మీ పార్వతి, కోట సూర్యప్రకాశ్‌రావు, పొనుగుపాటి అశోక్, కంచర్ల అరవిందరెడ్డి, అర్చకులు నరసింహాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, భాస్కరాచార్యులు, దామోదరాచార్యులు, ఎమ్‌విఎన్‌ఆచార్యులు, జగన్నధచార్యులు భక్తులు పాల్గొన్నారు. దేవదాయశాఖలో గతంలో పనిచేసి పదవి విరమణ పొందిన సహాయ కమీషనర్ వైద్యం కృష్ణమూర్తి శర్మ దంపతులు శుక్రవారం స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నీరాజనం, మంత్రపుష్పం చేశారు. అర్చకులు స్వామి వారి ప్రసాదాన్ని,శేషవాస్త్రాన్ని శర్మ దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, అలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు హెచ్చరిక



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని భువనగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి హెచ్చరించారు. భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేకనే లేనిపోని అబద్ధాల మాటలు మాట్లాడుతున్నారన్నారు. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజల నుండి ఓట్లను దండుకోవడానికి బీఆర్ఎస్ అభివృద్ధి పనులు అంటూ కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకున్నారే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ పాశంశివానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫకీర్ కొండల్ రెడ్డి, నానం కృష్ణ గౌడ్, కనుకుంట్ల బాబురావు, నరాల వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** ఈనెల 29, 30 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని దోసపహాడ్ గ్రామంలో సిపిఎం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో నిర్వహించాల్సిన ఉద్యమాలు, పోరాటలపై కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండేటి రాములు, గోగుల సోమయ్య, కృష్ణయ్య, నాగరాజు, మల్లయ్య, సైదులు, మంగమ్మ, వెంకన్న, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# దర్గా పంఖ ఊరేగింపు




**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి పట్టణంలోని సమద్ చౌరస్తా వద్ద గల దర్గా హజరత్ లాల్ షా వలి బాబా రహేమతుల్లాహ్ అలై దర్గా పంఖ ఊరేగింపు, ముత వల్లి దర్గా, సేవకులు ఎండీ.ఇంతియాజ్, ఎండీ.ఇస్తియాక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు, సహకరించిన మున్సిపాలిటీ అధికారులకు సిబ్బందికి, పోలీసు, బందోబస్త్ కలిపించిన అధికారులకు, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ.తాహేర్ ఘోరి, ఎండీ సలవొద్దీన్, ఎండీ.ఫయాజ్, రెయ్యాన్, మొఖ్తార్ కాఎరా నాజ్, రిదా, మరియం, ఎండీ.ఆదిల్, ఎండీ. రాషెద్ మౌలానా నసీమ్, షకీల్ హాజీ, బాబా, జావీద్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** ఈనెల 29, 30, డిసెంబర్ 1వ తేదీన సూర్యాపేటలో నిర్వహించే జిల్లా సిపిఎం పార్టీ తృతీయ మహాసభలను జయపర్దం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావుఅన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మహాసభలను జయప్రదం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. ఈనెల 29న జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన బహిరంగ సభ, 30న, డిసెంబర్ 1న ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు. ఈ సభలో ప్రజా సమస్యలపై భవిష్యత్ కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీనివాస్, జానయ్య, వెంకటరత్నం, బాలయ్య, యాదగిరి, సామేలు, భిక్షం పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని కంచనపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మల బాలనర్సయ్య తండ్రి సర్వయ్య మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు రూ.5 వేలు పంపగా కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి శుక్రవారం ధశదిన కర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిఏసిస్ వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మగాని లక్ష్మ య్య, షెక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్ పోస్టుకు దరఖాస్తు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామ శివారులోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో హెడ్ కుక్‌పోస్టు ఖాళీగా ఉన్నందున మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో బాలునాయక్ కోరారు. మిర్యాలగూడలో అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 45 సంవత్సరాల లోబడి, 7వ తరగతి కనీస విద్యార్హత కలిగి, వంట నైపుణ్య అనుభవం కలిగిన మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అర్హతలు గల వారు మండల వనరుల కేంద్రంలో ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పశువైద్య శిబిరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పశుగణాభివృద్ధి, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అవంతీపురం గ్రామంలో శుక్రవారం గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 54 గేదెలకు పలు రకాల వ్యాదులను గుర్తించి వాటికి వైద్యం అందించగా 59దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో ఆలగడప పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, జేవీవో వెంకటేశ్వర్లు, వీఏలు శ్రీకాంత్, సుభాన, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.శివారెడ్డి, గోపాలమిత్రలు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, హరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ



**ప్రజాపక్షం/యాదాద్రి :** భువనగిరి పట్టణంలోని తారకరామ్ నగర్ ఎస్సీ, ఎస్టి హాస్టల్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సన్న బియ్యంలో నాణ్యత లేకపోవడంతో అన్నం లద్దుగా ఉందని, ఏజెన్సీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావృతం కాకుండా చూడాలన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నాణ్యమైన భోజనం అం దించకపోతే చర్యలు తప్పవని హాస్టల్ వార్డెన్ హెచ్చరించారు.

## దివ్యాంగుల క్రీడా పోటీలు

**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం సీనియర్ దివ్యాంగులు 18 సంవత్సరాల నుండి 54 ఏళ్ల వరకు ఉన్న దివ్యాంగులు వివిధ కేటగిరీ లోని క్యారము, చేస్ షార్ట్ పుట్, రన్నింగ్, వీల్ చైర్స్ ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. గెలుపొందిన దివ్యాంగులకు ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి ,జిల్లా స్కూల్ గేమ్ ఫదరేషన్ విమల,సిడిపిఓ హరిత ,ఫిజికల్ డైరెక్టర్స్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి సునీత నాగిరెడ్డి పాల్గొన్నారు.



# గుర్రం యాదగిరిరెడ్డి సేవలు మరువలేనివి





**ప్రజాపక్షం/మోటకొండూర్:** సైకిల్ తొక్కుతూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా ఉద్యమాలలో ముందుండి పోరాటం చేసి మూడుసార్లు అసెంబ్లీకి ఎంపికైన ఆదర్శ నాయకుడు గుర్రం యాదగిరి రెడ్డి అని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూర్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో గుర్రం యాదగిరి రెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా హాజరై గుర్రం యాదగిరి రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, సీనియర్ నాయకులు బీరకాయల మల్లేశ్, జీలకపల్లి గణేష్, బీరకాయల మదు, మారబోయిన దేవరాజు, బాల నర్సయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకోని మండల కేంద్రంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గుర్రం యాదగిరిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ మండల కార్యదర్శి ఉట్కూరు నరసింహా మాట్లాడుతూ నిస్వార్ధ రాజకీయాలకు నిలువుటద్ద గుర్రం యాదగిరిరెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకుడు బాలగోని మల్లయ్య, కడమంచి జగన్నాధం, ఉట్కూరి భగవంతు, వీరమల్ల ముత్తయ్య, వెంకటయ్య, కల్లం రాంచందర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మాజీ శాసనసభ్యులు గుర్రం యాదగిరి రెడ్డి ఐదవ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం, వడ్లకొండ భారతమ్మ, వేపాక మీనయ్య, కైరం కొండ సాయిలు, ఘనబొయిన రాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల:** మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో శుక్రవారం స్వాతంత్ర సమరయోధుడు రామన్నపేట సాయుధ పోరాట యోధుడు, రామన్నపేట మూడు పర్యాయాలు శాసన సభ్యునిగా ఎన్నికైన, ఎర్ర మందారం గుర్రం యాదగిరి నాలుగవ వర్ధంతి సందర్బంగా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు కే.హరిచంద్ర యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిసిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల సహాయ కార్యదర్శి శాఖ సెక్రెటరీ సత్యనారాయణ చారి, నాయిని కృష్ణారెడ్డి, మీరాల ఐలయ్య, వై.గోపాల్, స్వామి, చంద్రయ్య, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.



## 68వ జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు మోటకొండూరు విద్యార్థి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నవంబర్ 8, 9, 10న జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి, నవంబర్ 23 నుండి 30వ తేదీ వరకు మహాసముండ్, దుర్గ్, చత్తిస్ ఘడ్ రాష్ట్రంలో జరగబోయే 68వ జాతీయ అండర్ 14 హ్యాండ్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు జెడ్పిహెచ్‌ఎస్ మోటకొండూరు పాఠశాల విద్యార్థిని ఉండాడి ప్రణవి 8వ తరగతి విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురాం రెడ్డి తెలిపారు. జాతీయ పోటీలలో తెలంగాణ జట్టు తరపున మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర జట్టు విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాతి మల్లేశం, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, రాజగోపాల్, ప్రభాకరరెడ్డి, భాగ్యశ్రీ, భవాని, రాజశేఖర్, సుధారాణి, శ్రీలత, రమేష్, విశ్వరూపం బృందం పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ముదిరాజులకు అండగా ప్రభుత్వం

**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** ముదిరాజులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగ ఉన్నదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలోని చెరువులో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన నాలుగు లక్షల 30 వేల చేప పిల్లలను చెరువులో వదిలారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 30 చెక్కులను సభ్యులకు అందించారు.



## పట్టా భూమిలో మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దామరచర్ల మండలంలోని రాళ్లవాగుతండాలో సర్వే నెం.301/2లో తన 3.35ఎకరాల తన భూమిలో ఓ పరిశ్రమ వారు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తూ బాధిత రైతు ధీరావత్ మోతిరామ్ అనే రైతు శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 439లో 9.22 ఎకరాల్లో పరిశ్రమ వారికి మైనింగ్ అనుమతులు ఉండగా దానికి ఆనుకోని ఉన్న తమ భూమిలో భారీ యంత్రాలతో మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఇదేంటని ప్రశ్నిస్తే అనుమతి ఉందని, దౌర్జన్యానికి పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిశ్రమ వారిపై చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలని కోరారు.

## క్షేత్రస్థాయిలో పనిచేయాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మరింత విశ్వాసం కలిగేలా క్షేత్రస్థాయిలో పథకాలను చేరవేసేలా సైనికుడు వలె పని చేయాలని తనను కలిసిన పోచంపల్లి అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ జిల్లా నాయకులు సూరెపల్లి రమేష్, ఉప్పునూతల వెంకటేష్‌లకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన నాయకులకు భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టాలని స్పీకర్ సూచించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తెలిపారు.

## అంతరించిపోతున్న బంజారా సాంప్రదాయాన్ని కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** అంతరించిపోతున్న బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత ప్రతి గిరిజన బిడ్డపై ఉందని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ అన్నారు. ఈనెల సంగారెడ్డి జిల్లాలోని 10 లక్షల మందితో గుడి తండా వద్ద పసల్వాడి గ్రామంలో ఈనెల తేదీ 24,25వ తేదీల్లో జరిగే జాతీయస్థాయి గోర్ మలవో సేవాలాల్ మహారాజ్ మహాబోగ్ సంస్కృతిక కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అంతరించి పోతున్న బంజారా సమాజ్‌లోని సంప్రదాయాలు, కట్టుబాట్లు, పెళ్లిళ్ల సంప్రదాయం, గోర్ సమాజాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, జిల్లాలో ఉండే ప్రతి బంజారా బిడ్డ ప్రతి తండా, బంజారా సమాజం పెద్దా ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి నాయక్, జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్, రమేష్ నాయక్, వెంకట్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై కళాజాత ప్రదర్శన



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాటు పై ఏడాది కాలం గడుస్తున్నా సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలపై కళాజాత ప్రదర్శనలు గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా శుక్రవారం మండలంలోని అమ్మనబోలు, బ్రాహ్మణ వెల్లంల, నార్కెట్పల్లి పంచాయతీ పరిధిలో నిర్వహించారు. ఈ కళాజాత ప్రదర్శనలో నకిరేకల్ ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో ఉమేష్, , ఎం పి ఓ సుధాకర్ స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

**ప్రజా పక్షం/ నిడమనూరు :**మండల పరిధి పార్వతిపురం గ్రామానికి చెందిన తోట కోటమ్మ కు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నిడమనూర్ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం శుక్రవారం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారు సీఎం ఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసు కోవాలని ఆయన సూచించారు,

